క్లుప్తంగా

దుప్పట్ల పంపిణీ


దుప్పట్లు అందిస్తున్న మాజీ జెడ్పీటీసీ కిలపర్తి సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి

బిక్కవోలు: పందలపాక గ్రామంలోని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సోమవారం చాకలి పేటలో ఉన్న చర్చి వద్ద మాజీ జెడ్పీటీసీ డాక్టర్ కిలపర్తి సత్యనారాయణ సమకూర్చిన 20 మంది పేదలకు దుప్పట్లు అందించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎం.రత్నం ప్రత్యేక ప్రార్థన చేశారు. సొసైటీ అధ్యక్షుడు సత్తి హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే వైద్యులు గ్రామంలోని పేదలకు సేవలు అందిస్తూ, మానవ సేవ మాధవసేవ భావించిన పేదలకు దుప్పట్లు అందించిన దాతను అభినందించారు. జిలగం సత్తి బాబు,కొవ్వూరి సూర్యనారాయణరెడ్డి, అడగర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నసమారాధన


అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

బిక్కవోలు: పందలపాకలోని సరిపల్లిపేట వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని అన్నసమారాధన నిర్వహించారు. సోమవారం ఉదయం ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అన్నసమారధన పాల్గొన్నట్లు ఆలయం కమిటీ సభ్యులు తెలిపారు.

సోమేశ్వరునికి పూజలు

పెదపూడి: గ్రామంలోని శ్యామలాంబ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో సోమవారం, నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు కె.వెంకట్రావు ఉదయం స్వామి వారికి విశేష పూజలు చేశారు. పంచామృతాభిషేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

నేడు రెండో విడత ఆరోగ్య సురక్ష ప్రారంభం


పెదపూడి: జి.మామిడాడలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం రెండో విడత కార్యక్రమం ప్రారంభించనున్నామని ఎంపీడీఓ వి.వి.సాయిబాబు తెలిపారు. ఆయన పెదపూడిలో సోమవారం మాట్లాడుతూ పేదలకు సంపూర్ణ ఆరోగ్యం, కార్పొరేట్ వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు, ఆరోగ్యశాఖ వైద్యులు, సిబ్బంది నిబంధనల ప్రకారం కార్యక్రమం చేపట్టాలన్నారు.

వేంకటేశ్వరస్వామికి కలెక్టర్ పూజలు


స్వామి సన్నిధిలో కలెక్టర్ మాధవీలత, కుటుంబ సభ్యులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత కుటుంబ సభ్యులు సోమవారం స్థానిక ఏవీ అప్పారావు రోడ్డులోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలకు అంతా మంచి జరగాలని పూజలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించారు.

గైట్‌లో గాయని మంగ్లీ


గైట్ కళాశాలలో మాట్లాడుతున్న మంగ్లీ

రాజానగరం: తల్లిదండ్రులను మించి దైవం లేదని, కన్నవారి కలలను సాకారం చేయడం, వారికి తగిన గౌరవం ఇస్తూ, ఆప్యాయతానురాగాలు అందించడం మన బాధ్యతని ప్రతి ఒక్కరు గుర్తించాలని ప్రముఖ సినీనేపథ్య గాయని మంగ్లీ అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జిల్లాకు వచ్చిన ఆమె చైతన్య విద్యా సంస్థల చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు(చైతన్యరాజు) ఆహ్వానంపై గైట్ ఇంజినీరింగ్ కళాశాలను సోమవారం సందర్శించారు. విద్యార్థులతో కలిసి కొద్దిసేపు ముచ్చటించారు. సెల్ఫీలు తీసుకున్నారు. అవసరం మేరకే సెల్ ఫోన్లు వినియోగించాలని, మానవ సంబంధాలను పదిలంగా చూసుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు.

నూతన ఉత్సాహం


రాజమహేంద్రవరం ప్రకాశం నగర్‌లో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా నివాసం వద్ద జరుగుతున్న హోమం

ప్రజలందరూ ఆనందంగా ఉండాలి

ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు జక్కంపూడి రాజా భగవంతుడిని కోరుకున్నారు. 2024 సంవత్సరం వేడుకలు సోమవారం రాజమహేంద్రవరం ప్రకాశం నగర్‌లోని ఎమ్మెల్యే రాజా నివాసం వద్ద ఘనంగా జరిగాయి. స్వల్ప కాలంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన జగనన్న పాలనను ఆశీర్వదించాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాని కాంక్షిస్తూ హోమం నిర్వహించారు. దీంతో ఆధ్యాత్మిక సందడి ఏర్పడింది. ఈ హోమంలో కుటుంబ సభ్యులంతా పాల్గొన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు, శ్రేణులు ఎమ్మెల్యే రాజా ఇంటికి వచ్చా రు. వారి అభిమానికి కృతజ్ఞతలు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచులు, మాజీ కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు


కొంకుదురులో జిల్లా మహిళ సంక్షేమ సంఘం చైర్మన్ రొంగల పద్మావతికి శుభాకాంక్షలు చెబుతున్న మహిళలు

బిక్కవోలు: నూతన సంవత్సర వేడుకలు ఆదివారం సాయంత్రం నుంచే సందడిగా ప్రారంభమయ్యాయి. మహిళలు ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. వేడుకగా ప్రారంభమయ్యాయి. యువకులు మోటరు వాహనాల పై కేరింతలు కొడుతూ ర్యాలీ నిర్వహించారు. రాత్రి12 గంటలకు బాణసంచా కాల్పుల నడుమ కేకు కట్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుతూ తినిపించుకొన్నారు. ఈ తరుణంలో పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. మండలంలోని పలు క్రీస్తు ప్రార్థనా మందిరాలో ప్రత్యేక పార్థనలు జరిగాయి. సోమవారం ఉదయం దేవాలయాలకు వెళ్ల ప్రత్యేక పూజలు చేసి బంధువులు, స్నేహితులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డికు శుభాకాంక్షలు

బిక్కవోలు: నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డికు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం అనపర్తిలో గంగిరెడ్డి నర్సింగ్ హోంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ జంగా వీరవెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బిక్కవోలు నుంచి అర్చకులు వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. జిల్లా మహిళ సంక్షేమ సంఘ చైర్మన్ రొంగల పద్మావతి, ఊలపల్లి, పందలపాక సత్తి హరిప్రసాద్, వైస్ ఎంపీపీ బుద్దాల కన్నారావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఉస్మాన్ బాషా, మాజీ జెడ్పీటీసీ కిలపర్తి సత్యనారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


కోరుకొండ ఆర్‌సీఎం చర్చిలో కేక్ కట్ చేస్తున్న రెవరెండ్ ఫాదర్ మాణిక్యం

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- రంగవల్లుల అలంకరణలో మహిళలు, చిన్నారులు

జిల్లా మహిళ సంక్షేమ సంఘం చైర్మన్‌కు శుభాకాంక్షలు

కొంకుదురు గ్రామంలోని జిల్లా మహిళ సంక్షేమ సంఘం చైర్మన్ రొంగల పద్మావతికి పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, డ్వాక్రా మహిళలు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

యువత ఆనందం

పెదపూడి: మండలంలోని నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ప్రజలంతా ఆనందంగా గడిపారు.

నూతనోత్తేజం

రంగంపేట: మండలంలోని పలు గ్రామాల్లో నూతన సంవత్స వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పిల్లలు, పెద్దలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపుకొని గ్రీటింగ్స్ పంచుతూ కేక్‌లు కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు భారీ సంఖ్యలో అనపర్తి తరలివెళ్లారు. మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డికి నోట్స్ పుస్తకాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు.

చర్చిల్లో ప్రార్థనలు

మధురపూడి: కోరుకొండ ఎస్సార్ నగర్‌లోని ఆర్‌సీఎం చర్చిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా ఫాదర్ మాణిక్యం వాక్యసందేశం ఇచ్చారు. కేక్ కట్ చేశారు. మండలంలోని పశ్చిమగానుగూడెం, కోటికేశవరం, దోసకాయల పల్లి, కాపవరం తదితర గ్రామాల్లోని చర్చిల్లో నూతన సంవత్సరం ప్రార్థనలు జరిగాయి.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రముఖులు, ప్రజాప్రతినిధులకు అధికారులు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. అన్నవరం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యురాలు తాడి రజనీరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు తాడి హరిశ్చంద్రప్రసాద్ రెడ్డిలకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. వైఎస్సార్ సీపీ నాయకులు కేతినీడి అశోక్‌కుమార్, బొండాడ చందు, అయిల రామకృష్ణ, నీరుకొండ బాబ్జి, కోడూరి సత్తిరెడ్డి, బెల్లం ప్రసాదు, నాయకులు పాల్గొన్నారు.


కోరుకొండలో తాడి హరిశ్చంద్రప్రసాద్ రెడ్డి నివాసం వద్ద శుభాకాంక్షలు తెలుతున్న అధికారులు, నాయకులు

కొత్త ఏడాది సంబరం.. తాకింది అంబరం


పూలమాల వేసి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నేతలు

- సమాజ హితమే సీఎం జగన్ అభిమతం
- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- ఎమ్మెల్యేకి శుభాకాంక్షల వెల్లువ

అనపర్తి: మండలంలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. కొత్త ఏడాది 2024కు స్వాగతం పలికే క్షణాలను మధురానుభూతిగా మలుచుకోవాలనుకునే ప్రతి ఒక్కరూ చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ఆనందోత్సాహాలు నడుమ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సంబరాలు జరుపుకొన్నారు. 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024 సంవత్సరాన్ని స్వాగతిస్తూ సోమవారం రాత్రి 12 గంటలకు యువత, పలువురు ప్రజలు, వివిధ సంఘాల నేతలు, రాజకీయ నాయకులు నూతన సంవత్సర కేక్ కట్ చేసి నూతన సంవత్సరంలో సమాజంలో ప్రతి ఒక్కరికీ సకల శుభాలు కలగాలని, సంతోషంగా ఉండాలని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో యువత బాణసంచా కాల్పులతో హల్‌చల్ చేశారు. ఇదిలా ఉండగా ఇళ్ల ముంగిట మహిళలు వివిధ రకాల రంగులను వినియోగించి వేసిన ముగ్గులతో వీధులన్నీ రంగులమయంగా మారాయి.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు వెల్లువ

ఆంగ్ల నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకుని సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందితో ఎమ్మెల్యే స్వగృహం వద్ద నూతన సంవత్సర శోభ నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజహితమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అభిమతమని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షోభం లోనూ అన్ని సంక్షేమ పథకాలను నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా, కులమతాలకు తావివ్వకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. పరిపాలనలో వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతున్న సీఎం జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. దైవానుగ్రహంతో సమాజంలో ప్రతీ ఒక్కరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

నోట్ బుక్స్ అందజేసి.. ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చే వారు పుష్పగుచ్ఛాలు, పూల దండలు, స్వీటు బాక్సులు, పండ్లతో రావద్దని ఎమ్మెల్యే ఇచ్చిన ముందస్తు సందేశానికి ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానుల నుంచి మంచి స్పందన లభించింది. ఎమ్మెల్యే దంపతుల ఆకాంక్షలకు అనుగుణంగా వారికి శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన వారంతా ఎమ్మెల్యే దంపతులు ఏర్పాటు చేసిన వైఎస్సార్ పుస్తక నిధికి నోట్ బుక్స్‌ను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీకి చెందిన పలువురు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అనపర్తి గ్రామ దేవత వీరుళ్ళమ్మ అమ్మవారి ఆలయం, శైవ క్షేత్రాలను భక్తులు దర్శించి ఏడాదంతా శుభాలు ప్రసాదించమని వేడుకున్నారు. వేకువ జామునే కొన్ని ఆలయాల్లో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు.

కరోనా మహమ్మారిపై అప్రమత్తం

- ప్రభుత్వాస్పత్రిలో ప్రత్యేక వార్డు
- అందుబాటులో మందులు
- వైద్య సిబ్బంది ఏర్పాటు

కంబాలచెరువు: కరోనా చికిత్స కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశారు. ఇటీవల కరోనా జేఎన్ 1 వైరస్ వ్యాప్తి చెందిన విషయం తెలిసిందే. వ్యాధి తీవ్రత పెరిగితే దానికి అనుగుణంగా చికిత్స అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇటీవల రాజమహేంద్రవరంలో కరోనా కేసు వెలుగు చూసిన నేపథ్యంలో, దానికి ఎదుర్కొనేందుకు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వార్డు సిద్ధం చేశారు.

పది పడకల వార్డు

రాజమహేంద్రవరంలోని బోధనాసుపత్రిలో 10 పడకల ప్రత్యేక ఐసీయూ వార్డును సిద్ధం చేశారు. అందులో అవసరమైన అన్ని రకాల వైద్య సామగ్రి, రోగికి అవసరమైన ఆక్సిజన్, వెంటిలేటర్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. కోవిడ్ లక్షణాలతో వచ్చిన వారికి వెంటనే పరీక్షలు నిర్వహించి, వారికి అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచారు. గతంలోని కోవిడ్ కేసుల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఆ దిశగా రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారులు, వైద్యులు ముందుకెళుతున్నారు. ఆక్సిజన్ ఇబ్బందులు లేకుండా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆక్సిజన్ ప్లాంట్‌ను పూర్తిగా సిద్ధం చేశారు. రెండు లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్లు, ఒక 1000 ఎల్‌పీఎల్ పీఎస్ఏ ప్లాంట్ అందుబాటులో ఉన్నాయి. అలాగే 110 వెంటిలేటర్లు, 100కు పైగా ఆక్సిజన్ సిలెండర్లు సిద్ధంగా ఉంచారు. అయితే కోవిడ్ వార్డులో ఒక పాజిటివ్ కేసు మాత్రమే ఉంది. ఆ వ్యక్తి పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని ఆసుపత్రి వైద్య వర్గాలు తెలిపాయి. మినహా ప్రభుత్వాసుపత్రిలో ఎటువంటి కోవిడ్ పాజిటివ్ రోగులు లేరని తెలిపారు.


కోవిడ్ వార్డు




ప్రభుత్వాసుపత్రిలోని ఆక్సిజన్ ప్లాంటు

ప్రత్యేక పరీక్ష కేంద్రం ఏర్పాటు

ప్రభుత్వాసుపత్రిలో ఉన్న ల్యాబ్‌లో కోవిడ్ పరీక్షలను గతంలో నిర్వహించేవారు. అయితే రోగులు, ఆసుపత్రికి వచ్చేవారు భయాందోళనలు చెందుతున్న నేపథ్యంలో ఆసుపత్రి ప్రాంగణంలోని ఒక మూల ప్రాంతంలో ప్రత్యేక గదిని ఏర్పాటు చేసి అందులో కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నారు. జ్వరం, రొంప, ఒళ్లు నొప్పులు, గొంతు నొప్పి వంటి లక్షణాలతో ఆసుపత్రికి వస్తే వైద్య సిబ్బంది కరోనా పరీక్షల గదికి పంపుతున్నారు. అలాగే గత కరోనాలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్‌తో కొంతమేర ఇబ్బందులు పడేవారు. దీంతో పూర్తి స్థాయి ఆక్సిజన్ ప్లాంటును అందుబాటులోకి తీసుకువచ్చారు.

అన్ని ఏర్పాట్లు చేశాం



ఇతర రాష్ట్రాలలో కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో అన్ని ఏర్పాట్లు చేశాం. ఆసుపత్రి ప్రత్యేక వార్డులో ఒక కోవిడ్ కేసు మాత్రమే ఉంది. అతడు పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడు. ఒకవేళ కోవిడ్ కేసులు పెరిగితే వాటిని ఎదుర్కొనేందుకు రెడీగా ఉన్నాం. రెండు రోజుల పాటు జ్వరం ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోండి. అలాగే ప్రజలు మాస్కులు ధరించాలి, భౌతికదూరం పాటించాలి, నిరంతరం చేతులను శుభ్రం చేసుకోవాలి.

– డాక్టర్ సూర్యప్రభ, సూపరింటెండెంట్, బోధనాసుపత్రి, రాజమహేంద్రవరం

నేటి నుంచి రెండో విడత సురక్ష వైద్య శిబిరాలు

కొవ్వూరు: ఈ నెల రెండో తేదీ నుంచి నెలాఖరు వరకూ కొవ్వూరు డివిజన్‌లో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించనున్నట్టు డీఎల్‌డీవో వి.శాంతమణి తెలిపారు. సోమవారం ఆమె కొవ్వూరులో విలేకరులతో మాట్లాడారు. 2న తాళ్లపూడి మండలం మలకపల్లి పీహెచ్‌సీ పరిధిలోని బల్లిపాడు, దేవరపల్లి మండలం గౌరీపట్నం పీహెచ్‌సీ పరిధిలోని గౌరీపట్నంలోను, కొవ్వూరు మండలం మార్కొండపాడు పీహెచ్‌సీ పరిధిలోని మద్దూరులోను, నిడదవోలు మండలం సమిశ్రగూడెం పీహెచ్‌సీ పరిధిలోని సింగవరంలోను, ఉండ్రాజవరం పీహెచ్‌సీ పరిధిలోని చివటం గ్రామంలోను వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 3న కొవ్వూరు పురపాలక సంఘం పరిధిలోని క్రిస్టియన్ పేట అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని సచివాలయంలోను, నిడదవోలు నెహ్రూ నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లోను జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 5న గోపాలపురం పీహెచ్‌సీ పరిధిలోని వేళ్లచింతల గూడెంలోను, నల్లజర్ల మండలంలోని దూబచర్లలోను, చాగల్లు మండలం నందిగంపాడులోను శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. 9న రాజం పాలెం, దొమ్మేరు-2లోను, మల్లవరం-1 లోను, కోరుమామిడి-1, ఉండ్రాజవరం-2 సచివాలయాల పరిధిలోను శిబిరాలు కొనసాగుతాయన్నారు. 10, 17, 24, 31 తేదీల్లో కొవ్వూరు క్రిస్టియన్ పేట, నిడదవోలు నెహ్రూ నగర్, 12న వేగేశ్వరపురం-2, అన్నదేవర పేట-1, దేవరపల్లి-2 ,19న ప్రక్కిలంక, జగన్నాథపురం, దుమంతునిగూడెం, ధర్మవరం, బ్రాహ్మణగూడెం-1, సమిశ్రగూడెం-2, పసలపూడి, 23న గోపాలపురం-1, అనంతపల్లి-2, కుమారదేవం -1, చాగల్లు-2, తాడిమళ్ల-2, ఉండ్రాజవరం-1, ఖండపల్లి-3, 27న తాళ్లపూడి-1, చిన్నాయిగూడెం -2,30న పెద్దేవం-1, కరగపాడు, నందమూరు, ఉనగట్ల శిబిరాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

గ్రామ స్వరాజ్య స్థాపన సీఎం జగన్‌తో సాధ్యం

- ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి
- కృష్ణారెడ్డికి పలువురు ప్రముఖులు, ఉద్యోగులు శుభాకాంక్షలు

అనపర్తి: గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపించారని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి అన్నారు. రామవరంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది కృష్ణారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


ఏఎంసీ కార్యాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి

241 మందికి వైద్య పరీక్షలు

సీతానగరం: స్థానిక కస్తూర్బాగాంధీ ఆశ్రమంలో శ్రీరామకృష్ణ మఠం, వేమగిరికి చెందిన పరమహంస యోగానంద కంటి ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచిత కంటి, వైద్య శిబిరాల్లో 241 మందికి పరీక్షలు చేశారు. సోమవారం సీతానగరం కస్తూర్బాగాంధీ ఆశ్రమంలో డాక్టర్ సత్యం రమేష్‌బాబు, డాక్టర్ డి.ఉమామహేష్ సేవలందించారు. శ్రీరామకృష్ణ మఠం వారి ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరంలో 168 మంది రోగులకు వైద్యసేవలు అందించారు. పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి వారి నిర్వహించిన శిబిరంలో 73 మందికి కంటి పరీక్షలు చేసి, ఐదుగురికి ఆపరేషన్లు అవసరమని గుర్తించి, వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రతినిధి జి.సుశీల, వై.వెంకటనారాయణ, కె.శ్రీనివాస్, చంటిబాబు, చంద్రరావు పాల్గొన్నారు.


సీతానగరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

అక్షతల వితరణ

సీతానగరం: అయోధ్య శ్రీరామచంద్రుని దివ్య అక్షతలను మండలంలో పంపిణీ చేస్తున్నారు. సోమవారం సీతానగరం, పురుషోత్తపట్నంలలో మండల సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ నుంచి వచ్చిన దివ్య అక్షతలను భక్తులకు అందజేశారు.

సమరసత సేవ ఫౌండేషన్ కన్వీనర్ అద్దె మల్లేశ్వరరావు, మండల మహిళా కన్వీనర్ కొణపల అభిలాష, సభ్యులు శ్రీవిద్య, వెంకటలక్ష్మి తదితరులు శ్రీరామనామ జపం పఠిస్తూ ఇంటింటికీ వెళ్లి దివ్య అక్షతలను అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


భక్తులకు అక్షతలు అందజేస్తున్న సమరసత సేవా సభ్యులు

పాలంగి తేగ.. టేస్ట్ భలేగా..

ఉండ్రాజవరం: మండలంలోని పాలంగి ప్రాంతంలో తయారైన తేగలకు నిడదవోలు, తణుకు నియోజకవర్గాల్లో చెప్పలేనంత డిమాండ్. ప్రస్తుతం తేగల సీజన్ కావడంతో ఈ గ్రామంలో తయారైన తేగలను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఎగబడుతున్నారు. పాలంగి ప్రాంతంలోని తేగలు బాగా ఊరతాయి. అదీగాక ఇక్కడి మట్టి మహిమో, మరేమో గాని వాటి రుచి అమోఘం. ఏటా సెప్టెంబర్ నుంచి జనవరి వరకూ పాలంగి ప్రాంతంలో తేగల విక్రయాలు జోరుగా సాగుతాయి. పెద్ద సైజు తేగల కట్ట (సుమారు 10 తేగలు) రూ.100, చిన్న సైజు తేగల కట్ట రూ.50, మరీ చిన్నతేగల కట్ట రూ.20 రేటుకు వ్యాపారులు అమ్ముతున్నారు. తేగల ధర అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండడంతో ఎక్కువ మంది వాటిని కొనుగోలు చేసి ఇష్టంగా తింటున్నారు. నిడదవోలు నియోజకవర్గంలో సుమారు 100 కుటుంబాలు ఏటా ఈ సీజన్‌లో తేగల విక్రయాల ద్వారా ఉపాధి పొందుతున్నారు. పూర్వం రైతులు పొలంలో తేగల పాతర వేసి, ఊరాక తవ్వి తీసి, కాల్చి వాటిని ఇంటికి తీసుకు వచ్చేవారు. దాంతో ఇంట్లో వారంతా రెండు, మూడు రోజుల పాటు వాటిని తినేవారు. ప్రస్తుతం చాలామంది రైతులు పొలాల్లోని తాటి చెట్లను తొలగించారు. అదీగాక తేగల పాతర వేయడానికి రైతులు, కౌలుదారులు ఇప్పుడు అనాసక్తి చూపుతున్నారు. దాంతో ఒకప్పుడు ఉచితంగా లభించే తేగలను ఇప్పుడు డబ్బు పెట్టి కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.


పాలంగిలో తేగలను శుభ్రం చేస్తున్న అమ్మకందారుడు